

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 28 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7


## టెట్‌తో సంబంధంలేకుండా పదోన్నతులు కల్పించాలి





**సూర్యాపేట సెప్టెంబర్ 28 మనంప్రతినిధిః** టెట్‌తో సంబంధంలేకుండా ఉపాధ్యాయులకు పదోన్నతులను ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా 2010 కంటే పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినాహాయింపునివ్వాలని, ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని ఎన్‌సిటిఈ 2010లో ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, దీని ప్రకారం ఆ సంవత్సరంలో టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిఉంటుందని, దీనిని పురాలోచించాలని కోరారు.

## మంత్రుల పర్యటను విజయవంతం చేయాలి



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్28 (మనం న్యూస్)ః** నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగే మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిల పర్యటను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మినర్సిం హస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తిలో 100 పడకాల ఆసుపత్రికి 44కోట్ల 45లక్షలతో భూమి పూజ కార్యక్రమం, 10కోట్లతో ఆర్అండీ రోడ్లు, అలాగే జాజిరెడ్డిగూడెంలో నీటి పారుదల నిపుణులు రాంరాజు విద్యాసాగర్ తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఫంక్షన్‌హాల్ విద్యాసాగర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోకవర్గ ప్రజల కోసం తుంగతుర్తిలో 100పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే తుంగతుర్తి గాదరి కిశోర్‌కుమార్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాదరి కిశోర్‌కుమార్ తుంగతుర్తిలో య్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, లునావత్ రవీందర్, ఉగ్గం లింగరాజు, దావుల లింగయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు సంబంధించిన పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జాజిరెడ్డిగూడెం, సెప్టెంబర్28(మనం న్యూస్)ః** తుంగతుర్తి నియోజకవర్గంలోరాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల పర్యటన సందర్భంగా జాజిరెడ్డిగూడెం మార్కెట్ యార్డులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో .5 కోట్లతో నిర్మించనున్న 100పకల ఆసుపత్రికి శంకుస్థాపన, రూ. 44కోట్లతో నిర్మించనున్న రోడ్లు, రూ. 2.8 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జిలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అధికారులు అన్ని పనులను పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంకట్‌రెడ్డి, పీడీ కిరణ్‌కుమార్, ఎడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీవో వీరబ్రహ్మాచారి, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, దేవాలయ ఛైర్మన్ విద్యాసాగర్, ఎంపీడీవో ఉమేష్‌చారి, తహసిల్దార్ జక్కి శ్రీనివాస్, డీఎంఅండ్‌హెచ్‌వో హర్షవర్ధన్, డాక్టర్ నిర్మలకూమార్, డీసీ హెచ్ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో అక్టోబర్ 2 నుండి సరికొత్త ధారావాహిక




**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 28 మనం న్యూస్ః** రెండు తెలుగు రాష్ట్రాల వీక్షకులు జీ తెలుగును ఎంతో ఆదరిస్తువస్తున్నారని, ప్రజలందరికి ఆ చానెల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. అక్టోబర్ 2 నుండి జీతెలుగులో సరికొత్త ధారావాహిక సీతే రాముడి కట్నం ప్రారంభం కానున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా నిరాడంబరత, నిష్కటమైన హృదయంతో, నిజాయితీగా జీవించే సీత అనే ఒక సాధారణ అమ్మాయి చూట్టు తిరిగే ఈ కథ తిరుగుతుందని, ఈ కథలో ఆమె ఒక మంచి టైలర్‌గా వృత్తిని కొనసాగిస్తుందని, అంతే నిజాయితీపరుడైన రామ్ అనే అబ్బాయి పోలీస్ అధికారి కావాలని కలలు కంటు తన తల్లి ఆదేశాసారం వారి కుటుంబపరమైన వ్యాపారాన్ని చూసుకుంటాడని... 2లో...




# రాజ్యాంగ రక్షణ కోసం సదస్సు

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 28 మనం న్యూస్:** సెక్యులర్ విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం అక్టోబర్ 1న నల్లగొండలోని బస్టాండ్ సమీపంలోని ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాలులో సమూహ సెక్యూలర్ రైటర్స్ ఫోరం రచయితలు ప్రజాస్వామిక వాదుల నేతృత్వంలో సదస్సును నిర్వహిస్తున్నట్లు సెక్యూలర్ రైటర్స్ ఫోరం బాధ్యులు కథా రచయిత చిన్నయ్య గురువారం పట్టణంలోని జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... దేశంలో పెరుగతున్న మత అసహనంతో పాటు రాజ్యంగ లక్ష్యాలను, నీరుగారుస్తు ప్రజల హక్కులను స్వేచ్ఛను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని పేర్కోన్నారు. సదస్సు కార్యక్రమానికి అధిక సంఖ్యలో మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాధులు, లౌకిక వాధులు, ప్రజా సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గోనాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణలో కవి కస్తూరి



ప్రభాకర్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగయ్య, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిసిఎంఎస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 28 మనం న్యూస్:** డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, సతిమణి 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక, తల్లి ఐలమ్మలు గురువారం ఎంతో ఘనంగా నిర్వహించారు. అభిమానులు భారీ కేకు, భారీ గజమాలతో అంగరంగవైభవంగా జరిపారు. ఈ సందర్భంగా వట్టె రేణుక మాట్లాడుతూ... జానయ్య యాదవ్‌ను కక్షపూరితంగా ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ప్రజలు ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని తొలగించలేరని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని తెలిపారు. అనంతరం అభిమానులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. దీంతో పాటుగా పలు సేవాకార్యక్రమాలలో పాల్గోన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, అపూర్వ బదిరుల పాఠశాల, ఆలేటి ఆశ్రమం, వివేక వృద్ధాశ్రమంలలో పండ్లు, బ్రెడ్



ప్యాకెట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వట్టె సిరిగణేష్, చాంద్ పాషా, అంజయ్య, అభిమానులు, పాల్గోన్నారు.

# మహిళా రిజర్వేషన్ రాబోయే 2024 ఎన్నికల్లో అమలు చేయాలి

**సూర్యాపేట టౌన్ సెప్టెంబర్ 28 మనం న్యూస్:** 2024లో జరుగనున్న ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో చేపట్టిన జీపు యాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... అక్టోబర్ 5న దేశరాజధాని ఢీల్లీలో చేపట్టే ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. 2014 ఎన్నికల ముందు బిజెపి ఇచ్చిన హామీలు అమలు చేయాలదని, ఎన్నికలు సమీపిస్తుండటంతో మహిళా బిల్లును ఎన్నికల కోసం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. మహిళల హక్కుల రక్షణ, భరోసా, భద్రత కల్పించాలని పేర్కోన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై అనుసరిస్తున్న వ్యతిరేకతపై నిరంతరం పోరాటం చేస్తునే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, అండం నారాయణమ్మ, చెరుకు ఏకలక్ష్మీ, వజ్జా శ్రీనివాస్, వినయ్, రాములు, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

# స్వామినాథన్ మృతిపట్ల బాగం, పోటు సంతాపం

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** హరిత విప్లవకారుడు ఎంఎస్ స్వామినాథన్ మృతిపట్ల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తీవ్ర సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వ్యవసాయ రంగ పురోభివృద్ధి, రైతాంగ మనుగడకు స్వామినాథన్ అనేక సిఫారసులు చేశారని వాటిని పాలక వర్గాలు అమలు చేయకపోవడమే నేటి వ్యవసాయ రంగ దుస్థితికి కారణమన్నారు. ఈ దేశంలో కరువు తాండవిస్తున్నప్పుడు హరిత విప్లవంతో నూతన సాగుకు బాటలు వేసిన మహానీయుడు స్వామినాథన్ అని వారు సంతాపంలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగ దిశ, దశను మార్చిన ఆయన రైతు బాగున్నప్పుడే సాగం బాగుంటుందని గిట్టుబాటు ధరలు కల్పించాలని, పెట్టుబడి ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలని ఆయన సిఫారసులు చేశారన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ చేసిన సిఫారసులను పాలకులు అమలు చేయాలని అదే ఆ మహానీయునికి ఇచ్చే సరైన నివాళి అని బాగం హేమంతరావు, ప్రసాద్ పేర్కొన్నారు.
౦.

# ఎం.ఎస్ స్వామినాథన్ మృతికి మాజీ మంత్రి తుమ్మల సంతాపం

**ఖమ్మం, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** కరువు రక్కసి కోరల్లో చిక్కిన దేశానికి హరిత విప్లవంతో బాటలు వేసిన స్వామినాథన్ మృతి తీరని లోటని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. దేశ వ్యవసాయ రంగం దశా దిశా మార్చిన యోధుడని, కోట్లాది మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపి దేశానికి ఆహార భద్రత కోసం పరితపించిన మహర్షి అని కొనియాడారు. స్వామినాథన్ కలలుగన్న హరిత విప్లవం కోసం ప్రభుత్వాలు పనిచేయాలని కోరార

## జీ తెలుగులో అక్టోబర్ 2 నుండి సరికొత్త ధారావాహిక

(మొదటిపేజీ తరువాయి)

తల్లి మహాలక్ష్మీకి ఎన్ని వ్యాపారాలు ఉన్న కాస్మొటిక్ కంపెనీ అంటే చాలా ఇష్టమని, తానేంతో ప్రేమించే కూమారుడికి మంచి అందమైన అమ్మాయిని ఇచ్చి వివాహం జరిపించాలని ఆశపడుతున్న తరుణంలో తనకు ఎంతమాత్రం నచ్చని సీతను ఎలా రామ్‌కు భార్యగా పొందుతుందిఅనే కథనే ఈ సీతే రాముడి కట్నం ధారావాహిక అని పేర్కోన్నారు. సీత పాత్రలో వైష్ణవి, రామ్‌గా సమీర్, మహాలక్ష్మీగా మంజులాలు నటించారని, అక్టోబర్ 2నుండి ప్రారంభంకానున్న ఈ ధారావాహిక సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు 12:30 గం. లకు ప్రసారం అవుతుందని తెలిపారు. ప్రేక్షకులు ఈ సిరియల్‌ను ఆధరించాలని కోరారు.

# పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య

**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 28మనం న్యూస్:** మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా నిడమనూర్ మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన అల్లకుంట్ల వెంకన్న జయలక్ష్మీ దంపతుల కుమారుడు రాకేష్ మహత్మ జ్యోతిరావుపూలే బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో 09వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో టాయిలెట్స్‌కు ఎదురుగా ఉన్న రేకుల షెడ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గుర్తించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమచారం అందించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సిఉంది.



### విద్యార్థి మృతికి సిబ్బందే బాధ్యులు:ఎస్ఎఫ్ఐ

ఆత్మకూర్ఎస్ మండల కేంద్రంలోని బిసి గురుకులంలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న అల్లకుంట్ల రాకేష్ పాఠశాలకు ఎదురుగానున్న మరుగుదోడ్ల ఉన్న ప్రాంతంలో గురువారం ఉరి వేసుకున్న విషయం తోటి విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడికి తెలిపారని, ఈ ఆత్మహత్య వెనుక సిబ్బంది హస్తం ఉన్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ధనియాకుల శ్రీకాంత్ ఆరోపించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులపై దుర్భాషలాడటం, పైపులతో కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఎంతో చురుకుగా ఉండే రాకేష్ మృతిపట్ల అనేక సందేహాలు ఉన్నాయన్నారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాకేష్ కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియాప్రకటించాలనిడిమాండ్ చేశారు.

# వినాయకుని సన్నిధిలో భక్తులకు అన్నదానం



**తిరుమలగిరి సెప్టెంబర్ 28 మనం న్యూస్:**

పట్టణంలోని మల్లేశ్వరి థియోటర్ సమీపంలో వినాయకుని విగ్రహదాత సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, గుండా ఈశ్వరయ్య, రాంబాబు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ముకుల్ వాస్నిక్ జన్మదిన వేడుకలు

## – వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



**నల్గొండ –సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ) :** న్యూఢిల్లీలో అఖిల భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు శ్రీ ముకుల్ వాస్నిక్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు. ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ తదితర రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మహారాష్ట్ర బుల్దానా జిల్లాకు చెందిన లక్ష్మణ్ రావు ఘుమ్రే నాయకత్వంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు హాజరయ్యారు.తెలంగాణకు చెందిన న్యాయవాది, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని, ముకుల్ వాస్నిక్ కు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు ఉదయం నుండి ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా, కోలాహలంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు రాజీనామా.. కారెక్కిన చిమిర్యాల నాయకులు కొండా పూర్ణ చందర్ రావు,లాలు,50 కార్యకర్తలు



**కోదాడ,సెప్టెంబర్ 28మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండా పూర్ణచందర్రావు,లాలుతో పాటు 20 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని అని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు.పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గిరిజనుల అభ్యున్నతికి పెద్దపీట వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.స్వరాష్ట్రంలో పేదల జీవితంలో కొత్త వెలుగులు నింపడం జరిగింది అని ఆయన అన్నారు.దశాబ్దాలుగా అణచివేతకు,వెనుకబాటుకు గురైన పేదల ఆత్మ గౌరవంతో బతికేలా చేసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన తెలిపారు.పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.తెలంగాణలో ప్రతి గడప గడపకు సంక్షేమం అని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత రెడ్డి,ఎంపీటీసీ బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు విష్ణువర్ధన్,మాజీ సర్పంచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం ఇసుకతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టొద్దు

## – రోడ్ల నిర్మాణ పనులు అడ్డుకున్న పీకే మల్లేపల్లి గ్రామస్థులు – పట్టించుకోని అధికారులు



**చింతపల్లి సెప్టెంబర్ 27 ( మనం న్యూస్):** నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీ.కే.మల్లేపల్లి గ్రామంలో ఎస్ టి ఎఫ్ నిధులతో రూ .20 లక్షల నేలతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను బుధవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకం ఇసుకతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో కాలనీవాసులకు అనుకూలంగా ఉండేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పీ.కే మల్లేపల్లిలో అధికారుల పర్యవేక్షణ లేకుండా నాసిరకం ఇసుక, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసుడైన పోలే లాలయ్య ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో అభివృద్ధినిధులు.... మంజూరైతే ఇష్టారాజ్యాంగ పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సరికాదు అన్నారు.

**నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**పోలే లాలయ్య, కాలనీ వాసుడు (పీ.కే. మల్లేపల్లి)**



20 లక్షల ఎస్టిఎఫ్ నిధులతో నిర్మిస్తున్న సిసి రహదారుల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి. నాసిరకం ఇసుక కాకుండా అధికారుల పర్యవేక్షణ లేకుండా నిర్వహిస్తున్నారు. అధికారులు పట్టించుకోని క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి సీసీ రహదారుల నిర్మాణ పనులను చేపట్టాలి.

**బిల్లులు నిలిపివేస్తాం: జీవన్ సింగ్ ( పీఆర్ఏఈ, చింతపల్లి)**

సిసి రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లేకుంటే వెంటనే బిల్లు నిలిపివేస్తాం. బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలి.

# నవోదయ ఫలితాలు జయ అకాడమీకే సాధ్యం:వి రామకృష్ణ




**కోదాడ,సెప్టెంబర్ 28మనం న్యూస్:** నవోదయ,సైనిక్ ఫలితాలు విద్యార్థులు సాధించాలంటే కేవలం కోదాడ పట్టణంలోని నయానగర్ లో గల జయ అకాడమీకే సొంతం అవుతాయని జయ అకాడమీ డైరెక్టర్ మరియు కరస్పాండెంట్ వి రామకృష్ణ అన్నారు. ముందుగా నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.అనంతరం వి రామకృష్ణ మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి కోదాడ లో నవోదయ %ు% సైనిక్ కు ఉత్తమ కోచింగ్ అందిస్తున్న ఏకైక ఇన్స్టిట్యూట్ జయ అకాడమి అని అన్నారు.మా ఇన్స్టిట్యూట్లో చదివిన బి.సుచేతన్ (హెచ్.నెం 03440724),బి.అఖిలేష్ (హెచ్.నెం 003440912),సిహెచ్ రిషి వర్ధన్(హెచ్.నెం 03440695) ఈ సంవత్సరం ప్రకటించిన నవోదయ ఫలితాలలో విద్యార్థులు సీట్లు సాధించారని తెలిపారు.గతంలో మా ఇన్స్టిట్యూట్ నుంచి సైనిక్ స్కూల్ కి,నవోదయకి ఎన్నో సీట్లు సాధించారని అన్నారు.అతి తక్కువ ఫీజుతో విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను మా కోచింగ్ సెంటర్ ద్వారా అందిస్తున్నామని అన్నారు.కోచింగు తీసుకోవాలని అనుకుంటున్నా విద్యార్థులు ఈ కింది నెంబర్ 9985 96 96 93 ను సంప్రదించగలరని తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాండురంగారెడ్డి



**నాగార్జునసాగర్ :** నందికొండ మున్సిపాలిటీ ఫైలాన్ కాలనీ ఫ్రెండ్స్ యూత్,నాయకులు, నేతలతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,నెల్లికల్లు సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

## -సిపిఎం పార్టీ మాజీ శాశనసభ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 28, (మనం న్యూస్ ):** ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మిర్యాలగూడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె గురువారం నాలుగో రోజు చేరుకుంది. మండల కేంద్రంలోని ఎంఆర్ఓ ఆఫీస్ ముందు సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ ఆశ వర్కర్లతో ప్రభుత్వం చాకిరీ చేయించుకుంటుందని ఆరోపించారు. ఆశ వర్కలకు 18వేలు వేతన ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పెద్దకదూరు జారీ చేయాలన్నారు ప్రమాద బీమా ఐదు లక్షల ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. ఏఎన్ఎం, జీఎన్ఎమ్, పోస్టులలో ఆశలకు ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఆశాలకు జాబ్ కార్డు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిఐటియు రాగిరెడ్డి,మంగారెడ్డి, రవి నాయక్, సైదులు శ్రవణ్ సైద జగన్ హనుమంతు ఆశా వర్కర్లు కళావతి,ఉషారాణి ,భాగ్యమ్మ జానకమ్మ ,పద్మ ,సుజాత ,రోజా పాల్గొన్నారు.

# 28 నుండి పాఠశాలలో వంట బంద్

- పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు వంట చేయము
- సమ్మె ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

**చండూరు –సెప్టెంబర్ 28( మనం న్యూస్):** మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన వేతనం పెండింగ్ బిల్లుల కొరకై మధ్యాహ్న భోజన కార్మికులు ఉద్యమించాలనిసిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణఅన్నారు. గురువారంచండూరు మండల కేంద్రంలోమధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఇప్పుడు ఇచ్చే వేతనానికి అదనంగా ?2000/ పెంచుతున్నట్లు గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించి 18 నెలలు దాటినప్పటికిని ఇంతవరకు అతిగతి లేదని, ప్రకటించిన నాటినుండి ఏరియాస్ తో సహా కలిపి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై టోకెన్ సమ్మె ఫలితంగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా కమిషనర్ అరుణకుమారి ను జూలై నెల నుంచి పెంచిన వేతనం చెల్లిస్తామని పెండింగ్ బిల్లులు వారం రోజులలో విడుదల చేస్తామని పత్రికా ప్రకటన చేశారు ఇకనుంచి ప్రతి నెల క్రమం తప్పకుండా బిల్లులు వస్తాయని అన్నారు కానీ ఇంకా కూడా కార్మికుల ఖాతాలలో బిల్లులు జమ కాని పరిస్థితి ఉన్నదని అప్పులు తెచ్చి పెట్టలేక కార్మికులు అర్ధాకలితో ఉండి విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర మిత్తీలు కట్టలేక అప్పులు తేలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు కానీ కొత్త మెనూ ప్రకారం వండి పెట్టాలని ప్రభుత్వం అనడం భావ్యం కాదని కొత్త మేనకు వెంటనే బడ్జెట్ కేటాయించి పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని అన్నారు. కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ గుర్తింపు కార్డులు పిఏపీఎస్సీ సౌకర్యము కనీస వేతనము కాటన్ దుస్తుల యూనిఫామ్ వంటకు సరిపడా గ్యాస్ ను పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అడ్వాన్సా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కట్ట యాదయ్య, ముత్త వాణి, పల్లె కవిత, ఇర్గి యాదమ్మ, కట్ట యాదమ్మ, మరియమ్మ, లక్ష్మమ్మ, రేణుక, రాములమ్మ, సీత యాదమ్మ, కట్ట ఇందు, సీత కమలమ్మ, సుగుణమ్మ, ఏరుకొండ రాధిక, ముత్తమ్మ, స్వాతికా, పార్వతమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ, పోలే మహేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా మున్సిపాలిటీగా ప్రకటించాలి. సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు



**మునుగోడు, సెప్టెంబర్ 28(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి లేదా నలగొండ రెవెన్యూ డివిజన్లో కొనసాగించాలి ఎందుకనగా మునుగోడు లో ఎస్ టి ఓ ఆఫీస్ మరియు రిజిస్టర్ ఆఫీస్ మరియు 100 పడకల ఆసుపత్రి జూనియర్ కాలేజీలు ఇంటర్ కాలేజీలు డిగ్రీ కాలేజీలు మరియు ఇక్కడ వ్యవసాయ మార్కెట్ నడవకపోవడం అదేవిధంగా ఇక్కడ ఎస్బిఐ బ్యాంక్ లేకపోవడం పేద ప్రజలు రైతులు వ్యాపారస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కనీసం మునుగోడు నుండి చండూరుకు బస్సు సౌకర్యం లేని చండూరులో రెవెన్యూ డివిజన్ ఆఫీసు ఏర్పాటు చేయటం ప్రతి ఒక్కరూ సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. అదేవిధంగా మునుగోడు నుండి నార్కట్పల్లికి బస్సు సౌకర్యం లేకపోవడం చాలా సిగ్గుచేటు అదేవిధంగా కనీసం శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను పట్టించుకోకపోగా బస్టాండ్ సమీపంలో ఉన్న సుమారు 20 గుంటల భూమిని అధికారులు ఒక భూస్వామికి అప్పజెప్పటం ఇంతకు మించిన ద్రోహం లేదు అదేవిధంగా ఇంకా కొప్పెర గుడిసెలు అదేవిధంగా చనిపోతే రోడ్లమీద శవాలు పెట్టి కర్మకాండలు చేసే దుస్థితి రావడం చాలా బాధాకరం కావున ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి మునుగోడు మండల కేంద్రానికి రెవెన్యూ డివిజన్ ఆఫీసు మరియు జూనియర్ కాలేజీలు డిగ్రీ కాలేజీలు కనీసం 30 పడకల ఆసుపత్రి కబ్జా గురైన బస్టాండ్ స్థలాన్ని దాన్ని అదేవిధంగా నిలువునా మిగులుగా ఉన్న గతంలో పేదల వద్ద దళితుల వద్ద ప్రభుత్వం గుంజుకున్న భూమిని పేదలకు పంచాలని అదేవిధంగా గురుకుల పాఠశాలకు స్థలము జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలకు, స్థలము మార్కెట్ గోదాం, స్థలము కరెంటు సబ్ స్టేషన్, నిర్మాణానికి స్థలము బీసీ హాస్టల్ ఈ స్థలం ప్రభుత్వ భూములు సర్వే చేసి కబ్జాలో ఉన్న దగ్గర ఉన్న భూస్వాముల దగ్గర ఉన్న భూములను రికవరీ చేసి ప్రభుత్వ కార్యాలయాలు కాలేజీలు హాస్పిటల్లో అన్ని ఏర్పాటు చేసి మునుగోడు మండలాన్ని కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలారా మండల ప్రజా ప్రతినిధులు మీరు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వాన్ని అధికారులను సంబంధిత ప్రజాపతులను నిలదీయకపోతే మన మునుగోడు నియోజకవర్గం పేరు ఉండదు. నాయకులారా, ప్రజలారా, ఇప్పటికైనా కళ్ళు తెరిచి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కూడా అభివృద్ధి కొరకు పోరాడాలని మీకు చేతులు జోడించి వేడుకుంటున్నాను.

# వినాయకుడి శోభ యాత్రలో పాల్గొన్న సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, సెప్టెంబర్ 28(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణంలోని 10వ వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి శోభాయాత్రలో తెలంగాణ ఉద్యమకారుడు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాల్గొని, యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని , భక్తిశ్రద్ధలతో శాంతి యుతంగా శోభయాత్ర జరుపుకోవాలని కోరారు.. అనంతరం కమిటీ సభ్యులు సంజయ్ దాస్ గౌడ్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తీగల శివ, పెరమళ్ళ ప్రదీప్, పంగ రెక్క ప్రణయ్, తీగల పవన్, బొప్పని ప్రవీణ్, ఈసం రాజు పాల్గొన్నారు.

## రిసోర్స్ పర్సన్ ల ఆధ్వర్యంలో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

### – పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి




**నల్గొండ– సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** మెప్మాలో పనిచేసే రిసోర్స్ పర్సన్స్ ల వేతనాలు 2000/–రూపాయలు పెంచుతూ కెసిఆర్ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ఆర్పీలు నల్లగొండ గడియారం సెంటర్లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటుందని... గతంలో ఆర్పీలకు 4000 రూపాయలు చేసిన కేసీఆర్ ఇప్పుడు మరో 2000 పెంచుతూ... మొత్తం 6000/– రూపాయలు అందించ నున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో అందరూ, సంతోషంగా ఉన్నారని మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచవలసిన అవసరం ముఖ్యంగా మహిళలకు ఉందని అలాగే నల్లగొండలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు కొనసాగాలన్న, పూర్తి చేయాలన్న మళ్లీ నలగొండ గడ్డపై గులాబీ జండా ఎగరేసే విధంగా తనను దీవించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ జెడ్ పి కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రి, కౌన్సిలర్లు సమీ,బోయినపల్లి శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, సీనియర్ నాయకురాలు సింగం లక్ష్మి... రిసోర్స్ పర్సన్స్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల జ్యోతి, సభ్యులు విజయలక్ష్మి ప్రమీల, లత పద్మ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి.. డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్



**వేములపల్లి సెప్టెంబర్ 28( మనం న్యూస్):** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం టి పి సి సి కార్యదర్శి కుందూరు రఘువీరారెడ్డి అన్నదానం కోసం చేయుత నందించగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతరెడ్డి,మాజీ సర్పంచి నాగవెల్లి మధు,మాజీ సర్పంచి జడ రాములు యాదవ్, మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, %దీ=ూ% గ్రామశాఖ అధ్యక్షుడు నాగవెల్లి శంకర్, వార్డు మెంబర్ బొంగర్ల గిరి, %ంఎ% సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, %ంఎ% సెల్ మండల అధ్యక్షుడు పుట్టల కొమ్ము వెంకన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్, మాజీ ఎంపీటీసీ తలకొప్పుల సైదులు,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు పుట్టల అనిల్, సైదులు,దైద గిరి,మాతంగి చంటి, కమిటీ మెంబర్ పందిరి రవి, బోస్కు బాలకృష్ణ,పగడాల నాగయ్య,పగడాల శ్రీను,జొన్నలగడ్డ నవీన్, చందు, గోపి,రామకృష్ణ,సాయి పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్మన్ భార్గవ్ బర్త్ డే సెలబ్రేషన్స్..!



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తిరునగర్ భార్గవ్ పుట్టినరోజు వేడుకలను గురువారం టీ ఎన్ బీ సభ్యులు సముద్రాల వినయ్ కుమార్, ముఖేష్, చిరంజీవి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఇంటి వద్దనే ప్రత్యేక రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తం దానం చేసింద్రు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పేషెంట్స్ కి, మున్సిపల్ కార్మికులకు ప్రత్యేకంగా తయారు చేసిన బోజనాలను అందజేశారు. వివిధ రంగాలకు చెందిన వ్యక్తులతో పాటు వ్యాపార, రాజకీయ వేత్తలు మున్సిపల్ చైర్మన్ కు బర్త్ డే విషెష్ చెప్పారు. బర్త్ డే విషెస్ చెప్పిన వారిలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు, కౌన్సిలర్లు ఉదయ్ భాస్కర్ గౌడ్, మల్గం రమేష్, సంజయ్, సైదిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, మన్నెం లింగారెడ్డి, ఉబ్బపల్లి మధు, ఖాదర్ ఇమ్రాన్ తదితులున్నారు.

# అక్రమ కట్టడం కూల్చివేత..!

**- లక్షల విలువైన ప్రభుత్వం భూమిలో నిర్మాణం చేపట్టిన వైనం..!**
**- రెవెన్యూ అధికారులకు అందిన ఫిర్యాదుతో చర్యలు..!**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలో రెవెన్యూ శాఖల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రభుత్వ భూమిలో ఏకంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్న పరిస్థితి నెలకొంది. ఓవైపు ప్రజా ప్రతినిధులు మరోవైపు సమాజంలో బలవంతులు ప్రభుత్వ భూములపై కన్నేసి ఇళ్ల, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూముల రిజిస్టర్లలో సర్కార్ భూముల వివరాలు అప్డేట్ అవుతున్న క్షేత్ర స్థాయిలో సర్కారు భూములన్ని మాయమవుతున్నాయి. కబ్జా చేసే వారిదే భూమి అన్నట్లుగా వ్యవహారం మారిపోయింది. ప్రభుత్వం భూముల హక్కులపై విడుదల చేసే జీవోలు సైతం భూ కబ్జా దారులకు వరంగా మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఓ ఎత్తయితే తాజాగా స్థానిక చింతపల్లి క్రాస్ రోడ్డు వద్ద అద్దంకిబి నార్కెట్ పల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న విలువైన ప్రభుత్వ భూమిలో హుటాహుటిన అక్రమ ఇంటి కట్టడం నిర్మాణం చేపట్టగా రెవెన్యూ



అధికారులకు ఈ నెల 26వ తేదీన ఫిర్యాదు వెళ్లడంతో వెంటనే కూల్చేశారు. విలువైన ప్రభుత్వ భూమిలో కట్టడం నిర్మించింది ఎవరు అనంతరం కూల్చేసిన విషయమై చర్చ నీయాంశమైంది. అయితే ఇదే ప్రభుత్వ భూమిలో కొన్నాళ్ల క్రితం ఓ ఇద్దరు అక్రమ నిర్మాణం చేపట్టారని ఆ నిర్మాణాలను కూలగొట్టాలని పలువురు కోరుతున్నారు. ఇదే ప్రాంతంలోని కొంత ప్రభుత్వ భూమిని కొన్నమని చెబుతున్న ఓ వ్యక్తి దానిని రెగ్యులర్ చేయించుకునే ప్రయత్నాలు చేసిన



విషయం చర్చకు దారి తీసింది.

# పలు సంఘ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**- పాల్గొన్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి - నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**చిట్యాల, సెప్టెంబర్ట్ 28(మనం న్యూస్ ):** చిట్యాల మండల కేంద్రంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు, 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు, 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆర్.ఎం.పి యూనియన్ భవన నిర్మాణ పనులకు, 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు, 10 లక్షలతో నిర్మించనున్న ఎస్టి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,కూరెళ్ల లింగస్వామి, జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీపీ కొలను సునీత వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్స్, వివిధ కుల సంఘ పెద్దలు నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు. భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన అనంతరం సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేనని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో



అమలు చేస్తున్నారు. అన్ని కులాలకి అండగా నిలుస్తూ, దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారు అని అన్నారు. టిఆర్ఎస్ పార్టీని మూడోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలియజేశారు.ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి అభివృద్ధిలో ముందుకెళ్తుందని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు పథకాలు అందేలా, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లేలా, దేశంలో ఎక్కడా లేని పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని, మూడోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి. నకిరేకల్ నియోజకవర్గాన్ని మరింత మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్లేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలియజేశారు.

# సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను కుటుంబాలకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మోత్కూర్ :** యూత్ కాంగ్రెస్ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గురువారం గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గడప గడపకు కుటుంబాలను కలిసి కాంగ్రెస్ పార్టీ తుక్కుగుడా విజయభేరీ సభలో సోనియా గాంధి ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలను వివరించారు దీనిలో భాగంగా1, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వాళ్లకు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మరియు ఉద్యమకారుల కుటుంబానికి 250 చదరపు గజాల ఇంటి స్థలం 2, మహాలక్ష్మి ప్రతి మహిళకు ప్రతినెల 2500 రూపాయలు, గ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయలకు, మరియు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.3, రైతు భరోసా రైతులకు కౌలు రైతులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు 12,000 వేల ఆర్థిక సాయం, పండించిన పంటకు 500 రూపాయల బోనస్.4, చేయూత 4000 రూపాయల నెలవారి పెన్షన్, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా5,గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు.6, యువ వికాసం విద్యార్థులకు పై చదువులకై ఐదు లక్షల రూపాయల గ్యారెంటీ కార్డు,ఈ యొక్క సంక్షేమ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడగానే అమల్లోకి వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల,



వెంకన్న టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అవిశెట్టి కిరణ్, ముసిపట్ల గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రసానిపల్లి సందీప్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి రాజాలు, తాళ్ల రాము, తొంటా నరేష్, శ్రీనాథ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిలిమల్లు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**నల్గొండ, సెప్టెంబర్ 28( మనం న్యూస్ ) :** తెలంగాణ ఉద్యమ నేత పద్మశాలి జాతి పిత బడుగు వర్గాల ఆశా జ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పోపా నల్లగొండ జిల్లా అధ్యక్షులు రావిరాల నర్సయ్య అన్నారు. స్థానిక ఎస్ పి టి మార్కెట్ లోని పోపా కార్యాలయం లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రో ద్యమంలో తెలంగాణ ఉద్యమంలో బాపూజీ సేవలను గుర్తించి ఆయనకు భారత రత్న బిరుదు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పోపా సభ్యులు పాపని వెంకటేశ్వర్లు ఆనందపు ఆదినారాయణ పున్న అంజయ్య లాల్ బహదూర్ శాస్త్రి ఎర్రమాద కరుణాకర్ సత్యరమణ కర్నాటి శ్రీనివాసులు పున్నచండి కేశ్వర్ గంజి రాజేందర్ రాపోలు వెంకటేశ్వర్లు పున్నసోమనాథ్,మునస వెంకటేశ్వర్లు, జెల్ల పుల్లయ్య,మద్దూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా గణేషుని వేడుకలు..!

**- 1500 మందికి అన్నదానం..!**
**- ఏర్పాట్లపై ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు చైతన్య అభినందనలు..!**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 28 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ శివాజీ యువసేన, కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు సహకారంతో గణేషుని నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా గురువారం ఇక్కడి ఇందిరమ్మ కాలనీ లే అవుట్‌బి1 లో కౌన్సిలర్ సహకారంతో సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. ఈ అన్నదాన ప్రక్రియను ఎమ్మెల్యే తనయుడు నల్లమోతు చైతన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, వింజం శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించడం ఏర్పాట్ల పై ఆర్గనైజర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన, శ్రీనన్న మిత్రబృందం పాల్గొన్నారు.

# నేటి తరానికి జాషువా కవిత్వం స్ఫూర్తిదాయకం



**మోత్కూర్ :** ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం గుర్రం జాషువా 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో జాషువా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు మాట్లాడుతూ గుర్రం జాషువా సమాజంలోని మూఢనమ్మకాలను కుల మత వివక్షతలను ఖండిస్తూ కవిత్వం రాశాడని, నేటి తరానికి జాషువా కవిత్వం స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, ఉపాధ్యక్షుడు వారాల యాదగిరి ,కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు , సభ్యులు దబ్బెటి సోంబాబు ,టి ఉప్పలయ్య ,కూరెళ్ల యాక స్వామి ,బయ్యని రాజు, బాబు చారి తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ నాయకులు ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలి

**వలిగొండ, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో టిఆర్ఎస్ నాయకుల ఏకపక్ష నిర్ణయాలను మార్చుకోవాలని, దళిత బందులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఎం నిరసన దీక్షకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకం, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల సహాయం లబ్ధిదారులను ఎంపిక చేసే విషయంలో గ్రామ సభలకు సంబంధం లేకుండా ఏకపక్షంగా తమ పార్టీ కార్యకర్తలకు కేటాయించుకోవడం సిగ్గుచేటని వెంటనే గ్రామ సభల ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. పైగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలను టిఆర్ఎస్ కార్యకర్తల పథకాలుగా మారుస్తున్నారని, గత ప్రభుత్వాలు నిజమైన లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రజలందరి సమక్షంలో రాజకీయాలకు అతీతంగా గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించే వారని, కానీ నేటి ప్రభుత్వం ఆ పథకాలను తమ పార్టీ కోసం కేటాయించిన పథకాలుగా మార్చుకుంటున్నారని వెంటనే ఈ విధానాన్ని మానుకోవాలని హెచ్చరించారు. అనేక గ్రామాల్లో రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్నారని, ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంగనామాలు పెడుతున్నారని, టిఆర్ఎస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు రాజకీయ వలసలను ప్రోత్సహిస్తున్న తమ పార్టీ నాయకుల విధానాలను వ్యతిరేకించాలని కోరారు, మండల వ్యాప్తంగా గృహలక్ష్మి పథకం కోసం సుమారు 5వేల పైగా లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారని దళిత బంధు, గృహలక్ష్మి పథకం,బీసీ/మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక విషయంలో టిఆర్ఎస్ నాయకులు ఎవరికి కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు, బీసీలకు మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం కింద ఇస్తామని పదేపదే చెబుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు నెలల నుంచి ఊరించడం తప్ప బీసీలకు, మైనార్టీలకు ఒక్కరికి అంటే ఒక్కరికి లక్ష రూపాయల రుణాలు అందించిన పరిస్థితి లేదని దీనికి సమాధానం ఎప్పుడు ఇస్తారు బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపును గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకపోతే గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, కర్ణ కంటి యాదయ్య, బుగ్గ చంద్రమౌళి, కల్కూరి ముత్యాలు, సిపిఎం నాయకులు వివిధ శాఖల కార్యదర్శులు దయ్యాల సత్య రాములు, పల్సం లింగం, దొడ్డి బిక్షపతి, దండెం నర్సిరెడ్డి, రాధారపు మల్లేశం, చేగురి నగేష్, మారబోయిన నరసింహ, కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, సుర్కంటి రామచంద్రా రెడ్డి, చేగురి నరసింహ, వేముల లక్ష్మయ్య, పిట్టల అంజయ్య, మంగ బాలయ్య, చెరుకు జంగయ్య, ఉంగ్రాటి పాపయ్య, బొడ్డు రాములు, దొడ్డి యాదగిరి, కల్కూరి రాంచందర్, కందుల బాలయ్య, ముంత స్వామి, పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి : సిపిఐ



**చింతపల్లి సెప్టెంబరు 28 ( మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులకు కనీస వేతనం రూ. 18 000 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన వంట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను ఉద్దేశించి వెంకటయ్య మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు 18000 ఇవ్వాలని వారికి ఈఎస్ఐ పిఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వంటగ్యాస్ వంట గదులు నిర్మించాలని గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ప్రతి పిల్లవానికి తరగతితో సంబంధం లేకుండా నాణ్యమైన పౌష్టికాహారం వఅందించాలంటే రోజుకు 25 రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు శేఖరా చారి, మాడుగుల సైదులు, సిపిఐ నాయకులు వింజమూరు నరసింహ, శంకర్, సైదులు కార్మికులు సిద్దే సైదమ్మ, రాములమ్మ, పార్వతమ్మ, జయమ్మ, జంగమ్మ, అలివేలు, వెంకటమ్మ, రామేశ్వరమ్మ, అంజమ్మ, సుమిత్ర, స్వాతి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

## లిఎట్టయ్య సేవలు చిరస్మరణీయం: కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పవన్ కుమార్

**చింతపల్లి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):**

చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మిక గురువు... ఇడుకుల్ల ఎట్టయ్య సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొండూరి పవన్ కుమార్ పేర్కొన్నారు. వెంకటేశ్వరనగర్ (మాల్) ఆయన స్వగృహంలో దశదినకర్మకు గురువారం ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, భాజపా సీనియర్ నాయకుడు ముడిగ వెంకటయ్య యాదవ్, కట్కూరి నారాయణ గౌడ్, కృష్ణ గౌడ్, నరసింహ, పడకండి శివ, మహమ్మద్ మదార్, అల్వాల వెంకటయ్య, అంగిరేకుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తుంగతుర్తి లో జరిగే సభను విజయవంతం చేయాలి

## -మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్



**మోత్కూర్ :** తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం నేడు తుంగతుర్తిలో జరిగే సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ గురువారం విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా మోత్కూర్ అన్ని గ్రామాల నుండి బి ఆర్ ఎస్ నాయకులుకార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు

# దాసరి చంద్రయ్యకు ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూర్ :** మోత్కూర్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దాసరి చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ దాసరి చంద్రయ్య కు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్,కో కో ఆర్డినేటర్ దాసరి నవీన్ కుమార్, గ్రామస్థులు కందుకూరి లక్ష్మయ్య,కందుకూరి బిక్షమయ్య,కందుకూరి యాదగిరి,గడ్డం వెంకన్న,

పార్టీ నాయకులు కందుకూరి సురేందర్,జిట్ట చింతయ్య,దాసరి కనకయ్య,కొంగరి మల్లేష్,కొంపెల్లి నర్సింహ,దాసరి నర్సింహ కందుకూరి నర్సింహ,గడ్డం స్వామి,దాసరి నరేష్,పందుల నరేష్ దాసరి మచ్చగిరి,పందుల సురేష్, సివ్వి నర్సింహ,పత్తేపురం నర్సయ్య,బచ్చలకూరి సాగర్,దాసరి మచ్చగిరి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# చెవిలో పువ్వులు పెట్టుకొని ఆశ వర్కర్ల నిరసన

**భువనగిరి, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమయంలో గురువారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామాల్లో అన్ని తరగతుల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వారి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి విడనాడి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని, న్యాయమైన సమస్యలు ఫిక్స్ వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే చర్చలకు నాయకత్వం జరిపి న్యాయమైన ఈ సమస్యలను పరిష్కారం చేయాలని లేదంటే ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగుని లలిత, మండల అధ్యక్షురాలు పల్లెర్ల జ్యోతి, నాయకురాలు శోభా, సంతోషా, సౌభాగ్య, అలివేల, సుజాత, పద్మ, పావని, బాలమణి, వనజ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ఇడుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరం

## - కంకణాల వెంకట్ రెడ్డి - బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**చింతపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇడుకుల్ల ఎట్టయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. మాల్ లో ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఎట్టయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్,పూల యాదయ్య,మల్లోజు జగన్, బాదేపల్లి నిరంజన్,గ్యార పోషయ్య, మోగుతాల శంకర్,మధు, కట్కూరి నారాయణ గౌడ్,యాదయ్య,జిట్ట జగదీష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా అనంతరెడ్డి

**వలిగొండ, సెప్టెంబర్ 28(మనం న్యూస్):** భువనగిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వాకిటి అనంతరెడ్డిని నియమించడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి తెలిపారు. ఈ నియామక పత్రాన్ని గురువారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కందాల రామకృష్ణారెడ్డి, కిసాన్ సెల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సంరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండా నాయకత్వంలోనే పేదోడికి న్యాయం

## -వివిధ గ్రామాల్లో పర్యటించిన మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి - సిపిఎం పార్టీలో భారీగా చేరికలు



**అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 28, (మనం న్యూస్ ):** సమాజంలో పేద ప్రజనికం ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కార వేదిక కమ్యూనిస్టు పార్టీఅని ఎర్రజెండా నాయకత్వంలోనేపేదోడికి న్యాయం జరుగుతుందని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం అడవిదేవుల పల్లి మండలంలోని మొల్కచర్ల, చింత చెట్టు తండా ,చిట్యాల ,ముదిమాణిక్యం, గ్రామాలలో ఆయన పర్యటి%శీ%చి ఆయన చేతుల మీదుగా పార్టీ జెండాలను ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు 200 మంది ఆయన సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని సిపిఎం పార్టీలో చేరినారు.. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాడి హక్కు పత్రాలు ఇప్పించిన పార్టీ సీపీఎం పార్టీ అని వారు పేర్కొన్నారు. అడవిదేవులపల్లి మండలం కావాలని పట్టు బట్టి పోరాడి మండల ఏర్పాటులో సీపీఎం ఎంతో ఉన్నతమైన పాత్ర ను పోషించిదని అన్నారు . ఈ రోజు అధికార పార్టీ సంక్షేమ పథకాలను %ు=ూ% పార్టీ పథకాలు గా మార్చివేసిందని. దీని వలన పేద ప్రజానీకం ప్రభుత్వ పథకాలకు దూరమవుతూ వారికి సంక్షేమం అందని ద్రాక్షగా మారిందని తెలిపారు. గృహలక్ష్మి పతకం అర్హులైన వారికి అందించలని అందులో రాజకీయా జోక్యం నివారించాలని పేర్కొన్నారు. దళిత,%దీజ% బందు నిజమైన పేదవారికి అందించాలని కానీ జరుగుతున్న వ్యవహారాలు చూస్తూ ఉంటే రాజకీయా,అధికార పార్టీ నేతలే వాటిని పంచుకునే దుర్మార్గ వ్యవస్థ కొనసాగుతుందని ఇటువంటి వారికి రాబోయే ఎన్నికల లో తగిన బుద్ధి చెపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా తీరని అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఉద్యోగలభర్తీ ,సంక్షేమ పథకాలు, ఊరి కో కోడి ఇంటికో ఈక చందంగా మారిందని వారు ప్రభుత్వ విధానాన్ని దుయ్యబట్టారు. అందరికీ సమానమైన న్యాయం జరగాలంటే ఎర్రజెండా రాజ్యం రావాలని ఈ మండల ప్రజానీకం ఎర్రజెండా సిపిఎం నాయకత్వంకు అండగా ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంగం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ ,రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, మండల కార్యదర్శి జిట్టంగి సైదులు, నాయకులు,సైదనాయక్ కోటిరెడ్డి, పాపానాయక్ ,కరీమున్నీసా, దయానంద్, జగన్, కోటి, శ్రవన్, హనుమంతు, రంగా,రామాంజనేయులు , సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ



**చింతపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వారి సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 18వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో పాల్గొన్న వెంకటయ్య మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తుందని, వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26000 చెల్లించాలని, పింఛన్ ఈఎస్ఐ వర్తింపజేసి ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. చట్టబద్ధంగా, శాంతియుత వాతావరణంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల ఆయాల, మినీ టీచర్లపై ఐసిడిఎస్ అధికారులు బలవంతంగా ఒత్తిడి చేస్తూ డ్యూటీలో జాయిన్ కావాలని బెదిరిస్తున్నారని. ఈ బెదిరింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు ని ర్వ వి ా స్తా వ ు న్నా ర ం . అధికారులు బెదిరింపులు మానుకొని రాష్ట్ర జేఏసీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని అన్నారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, ఉద్యోగ విరమణ అనంతరం టీచర్లకు పది లక్షలు, ఆయలకు ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని ఉద్యోగ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పిల్లలకు ఐదు రూపాయలు, గర్భిణులు బాలింతలకు పది రూపాయల చొప్పున ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడింది అని ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి శేఖరాచారి, సిపిఐ మండల కమిటీ సభ్యులు వింజమూరు నరసింహ, శంకర్, సైదులు, శ్రీకాంత్, అంగన్వాడీలు రమాదేవి, యాదమ్మ, వెంకటమ్మ, జ్యోతీ, అంజలి, పద్మ, శాంత కుమారి, సరిత, వీణ, అలివేలు, స్వరాజ్యం, స్వర్ణ, సరస్వతి, ధనలక్ష్మి, భారతి, శారద, ఎల్లమ్మ, బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**కట్టంగూర్ - సెప్టెంబర్ 28 (మనం న్యూస్ ) :** స్వాతంత్రోద్యమ సాధనలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విశేష కృషి చేశారని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లిగౌరవ శ్రీ జిల్లా ముత్తిలింగయ్య ఎంపీపీ గారులి మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు.ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఉద్యమకారుడిగా ప్రజాస్వామిక వాదిగా పీడిత ప్రజల పక్షపాతిగా నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా బాపూజీని అభివర్ణించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తరాల బలరాం, వైస్ ఛైర్మన్ పోగుల నరసింహ,నూక సైదులు చైర్మన్ ఎంపీడీవో పి సునీత, సూపర్డెంట్ చలపతి, ఎంపీ ఓ ఫర్వేజ్, ఏపీఎం వినోద, ప్రజా ప్రతినిధులు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా 10వ రోజు శ్రీ గణపతి పూజా కార్యక్రమాలు





**వేములపల్లి సెప్టెంబర్ 27 ( మనం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ కృష్ణా యూత్ ఆధ్వర్యంలో బుధవారంగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా10 వ రోజు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమంలో నాగవెల్లి శంకర్ దంపతులు, నాగవెల్లి శ్రీనివాస్ దంపతుల,జడ సైదులు యాదవ్ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం(ఈ రోజు) మధ్యాహ్నం మూడు గంటలకు లడ్డువేలం పాట అనంతరం శ్రీ గణపతి శోబయాత్ర ప్రారంభం అవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. గత 18 సంవత్సరాల నుండి గణపతి లడ్డు దక్కించుకున్న వారికి కళ్యాణం, సంతాన యోగం కలిగాయని ఆర్థిక ఆర్థిక వ్యాపార రంగాలలో కలిసి వచ్చిందని లడ్డు దక్కించుకున్న వారు చెపుతున్నారు. తమకు స్వామి వారు కృప ఎల్లవేళలా కలిగి ఉండాలని యూత్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే భాగ్యం వినాయక స్వామి కల్పించాలని కోరుతున్నారు

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపెనింగ్



**వలిగొండ, సెప్టెంబర్ 28 (మనం న్యూస్):** మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలను, గురువారం డోర్ టు డోర్ కాంపెనింగ్ ద్వారా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు వివరించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మహమ్మద్ సయ్యద్ మాట్లాడుతూ కర్ణాటకలో ఈ సంక్షేమ పథకాలు ఎలాగైతే 100 శాతం ప్రతి ఇంటికి చేరుతున్నాయో రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పథకం అమలు జరుగుతాయని, తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పోలె పాక విక్రం, బత్తిని వెంకటేష్, శేఖర్, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన చిత్తాపురం సర్పంచ్



**వలిగొండ, సెప్టెంబర్ 28( మనం న్యూస్):** మండల పరిధిలోని చిత్తాపురం గ్రామ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి గురువారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో కలసి చిత్తాపురం గ్రామానికి పాల సంఘం భవనం మంజూరు చేయవలసిందిగా కోరడమైనది. వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ కందాడిశ్రీనివాస్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లభోలు నరసింహ రాచమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.